మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :152 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 29-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు.



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో మరోసారి భారీగా ఐఏఎస్ అధికారులు బదిలీలు జరిగాయి. 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో.. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నారాయణ రెడ్డి, నల్గొండ కలెక్టర్‌గా త్రిపాఠిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా మందా మకరందు, పర్యాటక శాఖ సంచాలకులుగా జెడ్ కె.హనుమంతులును నియమించగా.. దేవాదాయ శాఖ సంచాలకులుగా హనుమంత్నలుకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. అయితే.. మరో డేరింగ్ లేడీ ఆఫీసర్ అయిన టీకే శ్రీదేవికి పురపాలక శాఖ సంచాలకులుగా కీలక బాధ్యతలు అప్పజెప్పింది రేవంత్ రెడ్డి సర్కార్. గతంలో బీఆర్ఎస్ హయాంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన టీకే శ్రీదేవి.. 2023లో కేంద్ర ఎన్నికల సంఘం వేటు వేయటంపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూ.. చర్చనీయాంశంగా మారారు. కాగా.. ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్.. కీలక శాఖ అయిన పురపాలన శాఖ బాధ్యతలు అప్పగించటం గమనార్హం. మరోవైపు.. విపత్తు నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శి హరీశ్‌కు ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది ప్రభుత్వం. ఇక.. డెయిరీ కార్పొరేషన్ ఎండీగా కె.చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.దిలీప్ కుమార్, ఆర్ అండ్ ఆర్, భూసేకరణ కమిషనర్‌గా వినయ్ కృష్ణారెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను కూడా ప్రభుత్వం బదిలీ చేసింది. ఏకంగా.. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రేవంత్ రెడ్డి సర్కార్ బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు స్థానచలనం అయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆ ఛార్జీలు తొలిగింపు..!




నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ప్రజలకు భారీ ఊరట లభించింది. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెరుగుతాయని గత కొంతకాలంగా జరుగుతున్న ప్రచారంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కాగా.. ఈఆర్సీ ఛైర్మన్ శ్రీరంగారావు చేసిన ప్రకటనతో రాష్ట్రంలో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు కోసం డిస్కంల ప్రతిపాదనలను సోమవారం (అక్టోబర్ 28న) రోజున ఈఆర్సీ తిరస్కరించటంతో విద్యుత్ వినియోగదారులకు భారీ ఊరట లభించినట్టయింది. 800 యూనిట్లు దాటితే ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ. 10 నుంచి రూ. 50 పెంచాలనే డిస్కమ్‌ల ప్రతిపాదనలను కమిషన్ ఎంతమాత్రం ఆమోదించలేదు. డిస్కంల 8 పిటిషన్లపై కమిషన్ తన అభిప్రాయాలను వెల్లడించిందని ఈఆర్సీ ఛైర్మన్ శ్రీరంగారావు తెలిపారు. అన్ని పిటిషన్లపై ఎలాంటి లాప్స్ లేకుండా వెల్లడించాలని ఈఆర్సీ నిర్ణయించిందని శ్రీరంగారావు తెలిపారు. 40 రోజుల తక్కువ సమయంలో నిర్ణయం వెలువరిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులు, వినియోగదారులు, ప్రభుత్వ సబ్సిడీ దృష్టిలో పెట్టుకొని కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. విద్యుత్ ఛార్జీలు ఏ కేటగిరిగిలో కూడా పెంచడం లేదని శ్రీరంగారావు స్పష్టం చేశారు. ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ.10 యథాతథంగా ఉంటాయని క్లారిటీ ఇచ్చారు. పౌల్ట్రీ ఫాం, గోట్ ఫాంలను కూడా కమిషన్ ఆమోదించలేదన్నారు. హెచ్‌టీ కేటగిరిలో ప్రతిపాదనలు రిజక్ట్ చేశామని శ్రీరంగారావు చెప్పుకొచ్చారు.

# భవిష్యత్తులో యుద్ధవిమానాలనూ ఎగుమతి చేస్తాం

నమస్తే హైదరాబాద్ : భారతదేశంలో ప్రైవేట్ రంగంలో తొలి యుద్ధ విమానాల తయారీ కర్మాగారం అందుబాటులోకి వచ్చింది. గుజరాత్‌లోని వడోదరలోని టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్‌లోని నెలకొల్పిన సి-295 సైనిక రవాణా విమానాల ఉత్పత్తి ఫ్యాక్టరీని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. వచ్చే ఏడాది సెప్టెంబరు నుంచి ఉత్పత్తి మొదలవుతుంది. %జ%-295 విమానాల %ఫీూూ% ప్లాంట్‌కు ప్రధాని మోదీ 2022లో శంకుస్థాపన చేశారు. సైన్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతోన్న కేంద్రం.. స్పెయిన్ నుంచి రఫేల్ యుద్ధ విమానాలతో పాటు సైనిక రవాణా విమానాల కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలో సీ 295 సైనిక రవాణా విమానాలను రూ.21 వేల కోట్లతో కొనుగోలు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా సీ-295 రకం మిలటరీ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న మిలటరీ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కంటే శక్తివంతమైన ఇంజిన్, ఎక్కువ బరువును మోసుకెళ్లే సామర్థ్యం సీ-295 సొంతం. దీంతో 6 దశాబ్దాలుగా వినియోగిస్తున్న %ూజతీశీ%-748 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను వీటితో భర్తీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. 2021 సెప్టెంబర్‌లో భారత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం 56 విమానాల్లో 16 విమానాలను నేరుగా తయారు చేసి అప్పంగించడంతో పాటు మరో 40 విమానాలను భారత్‌లోనే తయారు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం టాటా



అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్‌తో కలిసి గుజరాత్‌లోని వడోదరలో ప్లాంట్ ఏర్పాటు చేసింది. సైనిక అవసరాల కోసం భారత దేశంలో ఏర్పాటైన తొలి ప్రైవేట్ సెక్టార్ అసెంబ్లీ లైన్ కూడా ఇదే. ఈ ప్లాంట్ నుంచి తొలి విమానం 2026 సెప్టెంబర్‌లో బయటకు రానుంది. అప్పటి నుంచి మొదలుపెట్టి 2031 ఆగస్ట్ నాటికి మొత్తం 40 విమానాలను ఇక్కడ తయారు చేస్తారు. ప్రారంభోత్సవ వేడుకలో ప్రధాని మోదీ మాట్లాడుతూ వడోదరలో తయారు చేసిన విమానాలను భవిష్యత్తులో ఎగుమతి చేస్తామని చెప్పారు. "టాటా-ఎయిర్‌బస్ తయారీ కేంద్రం భారతదేశం-స్పెయిన్ సంబంధాలను, 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' మిషన్‌ను బలోపేతం చేస్తుందని తెలిపారు. %జ%-295 విమానాల %ఫీూూ% ప్లాంట్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ 2022, అన్నారు. ఈ సందర్భంగా టాటా సన్స్ మాజీ ఛైర్మన్ రతన్ టాటాకు కూడా ప్రధాని మోదీ నివాళులు అర్పించారు. ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న మేధావులు.. టాటా ఈ నెల ప్రారంభంలో 86 సంవత్సరాల వయస్సులో మరణించారంటూ గుర్తుచేసుకున్నారు.

## ప్రపంచం మొత్తం ఇండియా వైపు చూస్తోంది: ప్రధాని మోదీ..



నమస్తే హైదరాబాద్ : గుజరాత్: ప్రపంచం మొత్తం నేడు భారతదేశం వైపు చూస్తోందని, పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వివిధ దేశాల నేతలు మనకు స్నేహ హస్తం అందించేందుకు ఆశగా ఎదురు చూస్తున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా లాతీ ప్రాంతంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.4,800 కోట్లతో పెద్దఎత్తున అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. భారతదేశంలో ఉన్న విస్తృత అవకాశాలపై ఇప్పుడు ప్రపంచ దేశాలు చర్చిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. మనం అంతర్జాతీయ వేదికలపై మాట్లాడుతుంటే పలు దేశాలు ఎంతో ఆతృతగా వింటున్నాయని చెప్పారు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న దేశాలు మనతో చేతులు కలిపేందుకు, భాగస్వామం అయ్యేందుకు ఉవిళ్లూరుతున్నాయని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలపై ప్రతీ దేశం తమను అడుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ వేదికలపై భారత్ హవా నడుస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ తమ దేశం ప్రతి సంవత్సరం 90వేల మంది భారతీయులకు వీసాలు మంజూరు చేస్తుందని ఢిల్లీ వేదికగా ప్రకటించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ మేరకు అవకాశాలు పొందేందుకు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత దేశ యువతపై ఉందని ఆయన అన్నారు. మనం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రపంచ వేదికలపై భారతదేశం ప్రభావం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని కొత్త కోణంలో చూస్తోందని అన్నారు. విదేశీలు ఇండియా సామర్థ్యాన్ని గుర్తించడం ప్రారంభించారని ప్రధాని చెప్పుకొచ్చారు. నేడు ప్రపంచం మొత్తం మనం చెప్పిన ప్రతి విషయాన్ని శ్రద్ధగా వింటోందని మోదీ అన్నారు. అమ్రేలి జిల్లాలో 2007లో డెయిరీ కోఆపరేటివ్‌ను ప్రారంభించినప్పుడు దానికి అనుబంధంగా కేవలం 25 గ్రామాలు మాత్రమే ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. నేడు ఆ సంఖ్య 700లకు చేరుకుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సారథ్యంలో అమ్రేలి జిల్లాలోని ఓడరేవులు బాగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పుకొచ్చారు. గుజరాత్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ చెప్పారు.

## కొత్త హెల్త్ స్కీమ్ ప్రకటించిన నీతా అంబానీ..

నమస్తే హైదరాబాద్ : రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ దేశంలోనే అత్యంత సంపన్న వ్యాపారవేత్త. అతని భార్య నీతా అంబానీ రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్‌గా సామాజిక కార్యక్రమాల కోసం ముఖ్యమైన పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నీతా అంబానీ ద్వారా ఒక పెద్ద సామాజిక కార్యక్రమం చేపట్టారు. పిల్లలు, యువకులు, మహిళలకు ఉచిత పరీక్షలు, చికిత్స సౌకర్యాలు అందించనున్నారు. సర్ హెచ్ఎన్ రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్ 10వ వార్షికోత్సవం సందర్భంగా నీతా అంబానీ లక్ష మందికి పైగా మహిళలకు ఉచిత పరీక్షలు, చికిత్సను అందిస్తామని హామీ ఇచ్చారు. సర్ హెచ్ఎన్ రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కొత్త ఆరోగ్య సేవా పథకంలో భాగంగా అట్టడుగు వర్గాలకు చెందిన పిల్లలకు ప్రత్యేక వైద్య ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో లక్ష మంది మహిళలకు అందించే ఆరోగ్య సేవలు కూడా ఉన్నాయి. ఇది కాకుండా దీని కింద ఏ సేవలు అందించనున్నారో తెలుసుకుందాం. నీతా అంబానీ మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ, అధునాతన చికిత్సలతో కలిసి రిలయన్స్ ఫౌండేషన్ ఒక దశాబ్దాన్ని



జరుపుకుంటామని, ఎందుకంటే భారతదేశానికి ఆరోగ్యకరమైన, ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఆసుపత్రిని ప్రపంచ స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో మేము మిలియన్ల మంది జీవితాలను మెరుగుపరిచామని అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

(నమస్తే హైదారాబాద్: ధర్మసాగర్)
హనుమకొండ: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో డిఆర్డిఎ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం పరిశీలించారు.

సన్న, దొడ్డు రకం ధాన్యాలు కొనుగోలుకు ఏర్పాటుచేసిన రెండు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతూ రైతులకు సరిపోను బస్తాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దొడ్డు,సన్న రకాల ధాన్యం వస్తుందని, తేమశాతాన్ని పరిశీలిస్తున్నారా అని, ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉందా, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారా, ధాన్యాన్ని సరిగ్గా క్లీనింగ్ చేస్తున్నారా అని అధికారులను, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల



వద్ద రైతులకు తాగునీరు, టెంటు, తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు.
అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాల కు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# బిక్షాటన చేస్తున్న మహిళకు నిత్యవసర సరుకులు అందించిన రామకృష్ణ గౌడ్



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): ఆల్విన్ కాలనీ124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఉంటూ భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వృద్ధ మహిళలకు హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వారి సహకారంతో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ చేతులమీదుగా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు మరియు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని సంస్థ వారిని కోరారు. కార్యక్రమంలో భారత్ గౌడ్, నరసింహులు, మల్లీశ్వరి, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, అమూల్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ బెట్టింగ్ తో మరో యువకుని బలి



ఘట్కేసర్ అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో బత్తిని సంధ్య తన కుమారుడు గణేష్ ఆన్లైన్ బెట్టింగ్ ఆడి స్నేహితులు మరియు బంధువుల వద్ద అప్పులు చేయడం వల్ల పురుగుల మందు తాగి చనిపోయాడని ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. వివరాల్లోకెళ్తే బత్తిని సంధ్య భర్త లేట్ దేవేందర్ కడారి గూడెం వర్ధన్నపేట మండలం వరంగల్ జిల్లా, తన కుమారుడు గణేష్ వయసు 22 సంవత్సరాలు బీటెక్ మూడో సంవత్సరం చదువుతూ ఘట్కేసర్ సమీపంలోని రాంపల్లి నందు తన ఫ్రెండ్స్ తో రూమ్ తీసుకొని ఉంటున్నాడని, దసరాకు ఇంటికి వచ్చి మరుసటి రోజు హైదరాబాద్ కి వచ్చాడని, 23 అక్టోబర్ నాడు రాత్రి 9 గంటలకు తన కొడుకు ఘట్కేసర్ రైల్వే స్టేషన్ వద్ద ఏదో పురుగుల మందు తాగాడని మిత్రులు సమాచారం ఇచ్చారని, గణేష్ ని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గణేష్ 28 అక్టోబర్ ఉదయం 04.05 నిమిషాలకు చనిపోయినట్లుగా డ్యూటీ డాక్టర్ నిర్ధారించాడని, గణేష్ పురుగుల మందుకు ఎందుకు తాగాడని తెలుసుకోగా ఆన్లైన్ బెట్టింగ్ ఆడేవాడని అందుకు ఫ్రెండ్స్, ఇతరుల వద్ద నుంచి అప్పులు చేశాడని, అప్పులు కట్టలేక మనస్తాపం చెంది పురుగుల మందు తాగాడని తెలిసింది. పోలీసులు బత్తిని సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్ బ్రహ్మయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 28) మండల పరిధిలోని నాగారం బంగ్లా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తహసిల్దార్ బ్రహ్మయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే రైతులకు మౌలిక వసతులు కల్పించాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, సిసి రామయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గిరిజన నాయకులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 28:
తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరైన గిరిజన కమ్యూనిటీ హాల్ భవనానికి ప్రభుత్వం భూమి కేటాయించి భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సోమవారం గిరిజన నాయకులు స్థానిక తహసీల్దార్ పీ దయానందంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య నాయక్ తండ గ్రామ తాజా మాజీ సర్పంచ్ లకావత్ యాకు నాయక్, ఎంపీటీసీ మాన్సింగ్ నాయక్, రవి నాయక్, బిక్షం నాయక్, బిక్షం నాయక్



తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీ హౌ కమిటీ చైర్మన్ అధ్యక్షతనరాష్ట్ర ప్రజా పద్దుల కమిటీ సమావేశం

నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ )
తెలంగాణ రాష్ట్ర ప్రజా పద్దుల కమిటీ సమావేశం సోమవారం హౌఉదయం హౌఅసెంబ్లీ కమిటీ హాల్ లో కమిటీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో కమిటీ సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, కాగ్ అకౌంటెంట్ జనరల్ మాధవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం ఈ సమావేశంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి కొత్తగా ఎన్నికైన చైర్మన్, సభ్యులు , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమను తాము పరిచయం చేసుకున్నారు.అనంతరం చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాగ్ నివేదికలలో ఉన్న ఆడిట్ పేరాల పెండెన్సీ గురించి హౌకమిటీ యొక్క మునుపటి నివేదికలలో చేసిన సిఫారసులపై తీసుకున్న చర్యలపై హౌచర్చించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు హౌకార్యదర్శులతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు.2021-22 మరియు 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన అకౌంట్స్తోపాటు, రాష్ట్ర ఆర్థిక, రెవిన్యూ రంగాలపై కాగ్ నివేదికలు 2024 ఆగస్టు 2న బడ్జెట్



సమావేశంలో శాసనసభకు సమర్పించడం జరిగింది. కాగ్ నివేదికల్లో ఉన్న ఆడిట్ పేరాలకు సంబంధిత విభాగాలు సమర్పించిన వివరణాత్మక హౌనోట్స్ హౌ కమిటీ యొక్క మునుపటి వార్షిక నివేదికలలో ఉన్న సిఫారసులపై తీసుకున్న చర్యా నివేదికలను పరిశీలించడంతోపాటు కాగ్ రిపోర్టును పరిశీలనకు చేపట్టడంలో కమిటీ పనిని సులభతరం చేయడానికి ఈ పిఏసి సమావేశాలు దోహదపడతాయన్నారు.పెండింగులో ఉన్న ఆడిట్ పేరాలను త్వరితగతిన క్లియర్ చేసేందుకుగాను కమిటీ సమావేశాలను తరచుగా నిర్వహించాలని నిర్ణయించడమయ్యింది.అకౌంటెంట్ జనరల్ 2.2.2. సమావేశాలకు హాజరు కావడమేకాకుండా,, కమిటీ పరిశీలించవలసిన ముఖ్యమైన అకౌంట్స్కు సంబంధించిన అంశాలను ఎత్తిచూపడం ద్వారా కమిటీకి సహాయ సహకారాలను అందించవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రానికి సంబంధించిన నివేదికలను సకాలంలో మరియు ఖచ్చితమైన పద్ధతిన ఖరారు చేయడంలో ఉత్తమ రీతిలో కమిటీకి తోడ్పడవలసిందిగా అకౌంటెంట్ జనరల్ హౌవారి కార్యాలయాధికారులను కోరారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు మరియు శాఖాధిపతులు తమ తమ శాఖలకు సంబంధించిన అకౌంట్స్ మరియు ఆడిట్ రిపోర్టులను పరిశీలించినప్పుడల్లా సమావేశాలకు హాజరయ్యి హౌఆడిట్ పేరాల చర్చల్లో పాల్గొని వాటి పరిష్కారానికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఛైర్మన్ గా ఉ ండే ఈ పదవీ కాలంలో అనుభవజ్ఞులైన గౌరవ సభ్యులు మరియు ఉన్నతాధికారుల దిశానిర్దేశంతో కమిటీ పనితీరులో మార్పు తీసుకువచ్చి, సకాలంలో నివేదికలను సమర్పించగలమని ఆశిస్తూ, ఈ సమావేశానికి విచ్చేసిన మీకందరికీ మరొక్కసారి గాంధీ హౌధన్యవాదాలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ కమిటీ యొక్క ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, ఆమె అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి గారు పేర్కొన్నారు. ముఖ్య కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, కార్యదర్శులు తదితరులు నిర్ణీత సమయంలోగా వివరణాత్మక నోట్స్ మరియు యాక్షన్ టేకన్ నోట్‌లను అందజేయాలని మరియు కమిటీకి నివేదికలను సకాలంలో అందించడంపై అన్ని ప్రభుత్వ శాఖల అధిపతులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాసరెడ్డి , రామరావు పవార్ , కూనంనేని సాంబశివరావు , టి.భాను ప్రసాదరావు, అకౌంటెంట్ జనరల్ హౌపి. మాధవి , అసెంబ్లీ లేజిస్లేచర్ డాక్టర్.వి నర్సింహా చార్యులు హౌఇతర అధికారులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ..



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) సచివాలయంలో హౌ ఉప ముఖ్యమంత్రి,హౌ ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి హౌ మల్లు మల్లు భట్టి విక్రమార్క ను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## నూతన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గా బాధ్యతలు స్వీకరణ





నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 28) నాగారం మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయంలో సోమవారం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా కుమారస్వామి, మహేష్ లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబు రావు సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. వీరు ఇటీవలే ఉద్యోగం పొంది నూతనంగా నాగారంలో బాధ్యతలు స్వీకరిస్తున్నట్లుగా డి ఈ తెలిపారు

## కొత్తచెరువు తండా పాఠశాల సందర్శించిన మండల విద్యాధికారి

లింగాల మండల పరిధిలోని కొత్తచెరువు తండా ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల విద్యాధికారి రికార్డులను పరిశీలించి ఆనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని ఉపాధ్యాయులకు సూచించారు విద్యార్థులు మంచి మార్కులు వచ్చే విధంగా. ఆటలలో రాణించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతగా పెట్టాలని సూసించారు.

## రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ గారిని సన్మానించిన డీజేఎఫ్ కమిటీ సభ్యులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 28: తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన చెవిటి వెంకన్న యాదవ్ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గారిని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా ఎన్నికై పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు సోమవారం వారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీజే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య, మండల అధ్యక్షులు గుండగాని రాము, అండెం సైదులు ,మజీద్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఆవులను తరలిస్తున్న డీసీఎం ను పట్టుకున్న పోలీసులు

**ప్రభుత్వ అనుమతి లేకుండా పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు తుంగతుర్తి ఎస్సై ఆర్. క్రాంతి కుమార్**

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 28: అక్రమంగా ఆవులను తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని సోమవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం అడ్డరోడ్డు వద్ద తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ తమ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా మద్దిరాల నుండి అర్వపల్లి వైపు డీసీఎం వాహనం వస్తుండగా అనుమానంతో అట్టి వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో పశువులు ఉన్నట్లు గుర్తించారు. తుంగతుర్తి ఎస్ఐ ఆర్ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం వాహనంలోని పశువులను లెక్కించగా 30 కోడె దూడలు 16 ఆడ దూడలు కలవు. పోలీసులు వాహన డ్రైవర్ను తమదైన రీతిలో విచారణ చేయగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాకు చెందిన వడిత్య కుమార్ తండ్రి పత్య అనే అతను ఆదివారం రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ సంతలో పశువులను కొనుక్కొని ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ దొంగతనంగా తుక్కుగూడ సంతలో అధిక ధరలకు అమ్ముటకు తీసుకు వెళ్తున్నట్టు డ్రైవర్ పోలీసులకు తెలియజేశాడు. డీసీఎం యజమాని కుమార్ తన డ్రైవర్ కు అధికంగా డబ్బులు ఇస్తూ అక్రమంగా రవాణా చేయిస్తున్నట్టు తెలిపారు. పశువులను అక్రమంగా కొనీ రవాణా చేస్తున్న యజమాని కుమార్ మరియు డ్రైవర్ ఎండి అన్వర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు పట్టుకున్న పశువులను సంరక్షణ నిమిత్తం గోశాలకు తరలించినట్లు తెలియజేశారు.

వాహనానికే నెంబర్ ప్లేట్ లేకుండా రవాణా






పోలీసులు పట్టుకున్న ఐచర్ డిసిఎం వాహనానికి ఎలాంటి నెంబర్ ప్లేట్ గాని వాహనం యొక్క నెంబర్ గాని లేవు. ఈ వాహనం పైభాగం నుండి కింది వరకు పాలిథిన్ కవర్లను కప్పి తాళ్లతో కట్టి ఆవులను తరలిస్తున్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మొదటి ఎస్సి వైస్ ఛాన్సలర్



ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ముల్గారం కుమార్ వైస్ ఛాన్సలర్ నియమితులయ్యారు .ప్రస్తుతం రీజనల్ సెంటర్ ఫర్ అర్బన్ అండ్ ఎన్విరాన్మెంటల్ డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. సివిల్ ఇంజనీరింగ్ రంగంలో అపార అనుభవం కలిగిన ఆయన బోధన పరిశోధన అంశాల్లో 29 సంవత్సరాల్లో వివిధ హోదాల్లో సేవలందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్ డిగ్రీ .జెఎన్టియు నుంచి మాస్టర్ డిగ్రీ .ప్రతిష్టాత్మక ఐఐటి బాంబే నుంచి డాక్టర్ రేట్ అందుకున్నారు .ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాల సీనియర్ ప్రొఫెసర్ గా కొనసాగుతున్నారు. ఆయన అసాధారణ సేవలు అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు .2018లో తెలంగాణ ప్రభుత్వం నుంచి ఉత్తమ అధ్యాపకుడిగా పురస్కారం తీసుకున్నారు. ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ 2019లో స్మార్ట్ ఇన్ఫ్రా టెస్ట్. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఉత్త అధ్యాపకుడి పురస్కారం 2014 మధ్య అంతర్జాతీయ స్థాయిలో అనేక పరిశోధన పత్రాలు సమర్పించి విశేష గుర్తింపు పొందారు .పాలనపరమైన అనుభవం వివిధ సెట్స్ కన్వీనర్ గా ఓయూ అదనపు కంట్రోలర్ గా సివిల్ ఇంజనీరింగ్ అధిపతిగా ఉస్మానియా ప్రిన్సిపాల్ గా. ఓయూ కంట్రోల్ గా పనిచేసిన కాలంలో పరీక్షల విభాగంలో డిజిటల్ సంస్కరణలు ప్రవేశపెట్టారు. శతాబ్ది ఉత్సవాలు నిర్వాణ ఆధునీకరణ మోడల్లో నిర్వహించాడు .అనేక సేవలు చేసిన ఆయన ప్రపంచవ్యాప్తంగా 20 నగరాలు పర్యటించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక పరిశోధన పత్రాలు సమర్పించారు. మొగులం ప్రొఫెసర్ కుమార్ రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తి కష్టపడే తత్వంతో అత్యున్నత శిఖరాలు ఆరోదించిన వ్యక్తి. ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో 107 సంవత్సరాల లో తొలి ఎస్సీ కేటగిరికి చెందిన వ్యక్తి ఉస్మానియా విశ్వవిద్యాలయం వి సి కావడం గొప్ప విషయంగా చెప్పుకోవచ్చు .ఎస్సీ కులాల మాదిగ కులానికి చెందినటువంటి ప్రొఫెసర్ కుమార్ సార్ గారు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ కావడం ఎంతో ఆనందదాయకం ఎ స్సీ కులాలకు కొంచెం చేయు త ఇచ్చే విధంగా మాదిగ జాతి గర్వించదగ్గ రోజు ఒక మాదిగ కులానికి చెందిన వ్యక్తి దక్షిణ భారతదేశంలో రెండవ విశ్వవిద్యాలయంగా చెప్పుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్ ఎన్నిక కావడం .ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు చేసుకున్న గొప్పతనం కూడా చెప్పవచ్చు .ఇప్పటివరకు ఎస్సీ కులాలకు చెందిన వ్యక్తికి విసి అవకాశం రాలేదు ఇప్పటికైనా గొప్ప అవకాశం ఎస్సి కులానికి చెందిన ప్రొఫెసర్ కుమార్ సార్ కు రావడం ఎస్సీ సామాజిక వర్గాలన్నీ కూడా తమ ఆనందాలు వ్యక్తం చేయడం జరుగుతుంది. అత్యుత్తమ ప్రమాణాలు గల విశ్వవిద్యాలయానికి ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి వి సి కావడానికి కష్టం సహనం పట్టుదలతో ఉన్నత స్థానాలకు చేరిన ప్రొఫెసర్ కుమార గారికి జాతి మొత్తం గొప్ప హర్షించదగ్గ రోజు.

## తెలంగాణా స్టేట్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా సద్ది వెంకట్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : భువనగిరి పట్టణానికి చెందిన సద్ది వెంకటరెడ్డి తెలంగాణ స్టేట్ టెన్నిస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన సికింద్రాబాద్లోని అశ్రాణీ హెూటల్లో రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ రామన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.అనంతరం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సద్ది వెంకట్ రెడ్డిని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ రామన్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు,ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, వివిధ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాయకుడు పొంగులేటికి జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్ ..



నమస్తే హైదరాబాద్ : "ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ ప్రజానాయకుడు" బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాడిన పెన్నిది తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్ లో వారి స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సన్మానించి పుష్ప గుచ్ఛ%శీ% అందజేశారు .... మరియు వీరితో పాటుగా పాల్గొన్న నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, శంకర్ పల్లీ మండలం సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి, ఇంద్ర రెడ్డి , శరత్ రెడ్డి , మొయినాబాద్ మండల సినీయర్ నాయకులు రాజు , దయానంద్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు...

## ఆనంద్ మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండలంలోని రామరాజు పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పునూతల ఆనందు అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి. మృతి చెందిన ఉప్పునూతల ఆనంద్ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చనిపోవడం చాలా బాధాకర విషయమని వారి కుటుంబ సభ్యులకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, బి ఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, గ్రామ ఇన్చార్జి కోతాటి నరసింహులు, ఈ రాసరావు అగేష్, బండి నరసింహులు, ఉప్పునూతల నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

## గ్రామాలలో మంచినీటి వాటర్ ఫిల్టర్ కరెంటు కట్ పై వచ్చిన దానికి స్పందించిన విద్యుత్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ : నిన్నటి రోజున గ్రామాలలో మంచినీటి వాటర్ ఫిల్టర్ కు కరెంటు కట్ అనేదానిపై వచ్చిన అభియోగానికి స్పందించిన విద్యుత్ ఉన్నతాధికారి ఆత్మకూరు ఏఈ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. ఈరోజు గ్రామాలలో లైన్మెన్ లకు చెప్పి విద్యుత్ను పునరుద్ధరించారు. దీనికి గ్రామ ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

# షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి తీర్మానం

నమస్తే హైదరాబాద్ : గజ్వేల్ పట్టణంలోని వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అధ్యక్షతన నూతన పాలకవర్గం రెండవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీకృత మార్కెట్ చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు.రైతులకు నాణ్యమైన సేవలు అందించడానికి పనిచేస్తుందని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. రైతులను దళారులు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని, రైతుల తమ పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోని అమ్మి గిట్టుబాటు ధరలు పొందాలని ఏఎం సి చైర్మన్ నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు.అన్ని మండలాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను



ప్రారంభించామని, కొనుగోలు కేంద్రంలోని రైతులు ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం సన్న వడ్లకు రూ. 500 రూపాయలు బోనస్ ఇస్తుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డిని వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ను, డైరెక్టర్లను మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి శాలువలతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ, ఏడిఏ బాబు నాయక్, ఏవో నాగరాజు, సూపర్వైజర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళిపై పోలీసులు ఆంక్షలు విధించారా



%దీపావళి పండుగ అంటేనే పటాకులు పేలాల్సిందే. కాకరపువ్వులు, చిచ్చుబుడ్లు, భూచక్రాల నుంచి మొదలుపెట్టి.. థౌసెండ్ వాలాలు, లక్ష్మీబాంబులు ఇలా పేర్లు ఏవైనా.. మోత మోగిపోవాల్సిందే. ఇటు భూమి మీద పేల్చే బాంబులే కాదు.. ఆకాశానికి దూసుకెళ్లి మిరుమిట్లుగొలిపే పటాసులు కూడా పెద్ద ఎత్తున కాలుస్తుంటారు. ఎంత ఎక్కువ కాలిస్తే.. అంత ఎక్కువ పండుగను ఎంజాయ్ చేసినట్టు. పండుగ రోజే కాదు.. దీపావళి వస్తుందంటే నాలుగైదు రోజుల ముందు నుంచే పటాకులు పేలుతూనే ఉంటాయి. మళ్లీ కార్తీక పౌర్ణమి వరకు ఈ మోత మోగుతూనే ఉంటాయి%శొ%ఇలాంటి సంబరంలో పోలీసులు ఆంక్షలు పెట్టారన్న పుకారు ఇప్పుడు తెలుగు జనాలను ఆందోళనలో పడేసింది. క్రాకర్స్ కాల్చటంపై హైదరాబాద్ పోలీసులు పలు ఆంక్షలు పెట్టారని.. వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని.. పలు నిబంధనలు పెట్టారంటూ నెట్టింట ఓ న్యూస్ వైరల్ అయింది. పండుగ రోజు రెండు గంటలు మాత్రమే అదీ 8 నుంచి 10 గంటల వరకే క్రాకర్స్ కాల్చాలన్న నిబంధనలు పెట్టారని.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీసులు హెచ్చరించినట్లు వార్తలొచ్చాయి. సరిగ్గా ఆ సమయంలోనే హైదరాబాద్ పరిధిలో నెల రోజుల పాటు 144 సెక్షన్ విధిస్తూ నిర్ణయం తీసుకోవడంతో.. ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. దీంతో కొన్ని హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.దీనిపై పోలీసుల నుంచి క్లారిటీ వచ్చింది. రకరకాల ఆందోళనలు.. సచివాలయం, సీఎం నివాసం, డీజీపీ కార్యాలయం, రాజ్భవన్ మొదలైన వాటిపై ఆకస్మిక దాడులకు కొన్ని గ్రూప్లు ప్లాన్ చేశారని ఇంటిలిజెన్స్ రిపోర్ట్ వచ్చిందని.. అందుకే 144 సెక్షన్ అమలులోకి తీసుకొచ్చినట్లు క్లారిటీ ఇచ్చారు. ఈ ఉత్తర్వులకు హైదరాబాద్లో దీపావళి వేడుకలకు ఎలాంటి సంబంధం లేదని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఎక్స్ వేదికగా స్పష్టం చేశారుమరోవైపు హైదరాబాద్ అబిడ్స్ పరిధిలోని బొగ్గుల కుంటలో ఆదివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పారాస్ బాణాసంచా దుకాణంలో జరిగిన పేలుడుతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. పక్కనే ఉన్న ఓ హెూటల్కు మంటలు వ్యాపించడంతో జనం భయంతో పరుగులు తీశారు. రాత్రి విక్రయాలు జరుగుతున్న సమయంలో ప్రమాదం జరిగింది. సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించడంతో పెనుప్రమాదం తప్పింది. భారీగా ఆస్తి నష్టం జరిగింది. పారాస్ దుకాణం పర్మిషన్ ఇచ్చిన చోటు కాకుండా మరోచోట పెట్టినట్లు అధికారులుగుర్తించారు . ఇలా నిబంధనలు అతిక్రమించే షాపులకు ఫైర్ సేఫ్టీ విభాగం నుంచి స్ట్రిక్ట్ ఆర్డర్స్ వచ్చాయి. టపాసు దుకాణాలకు పలు నిబంధనలతో కూడిన సర్క్యులర్ జారీ అయింది. ఓపెన్ ప్లేసుల్లో మాత్రమే దుకాణాలు తెరవాలని%శొ%పిల్లలను అనుమతించకూడదని తెలిపింది. ప్రతి ఫైర్ షాపు దగ్గర 200 లీటర్స్ వాటర్ డ్రమ్ములు, బకెట్స్ కచ్చితంగా ఉండాలని ఆదేశించింది.

టపాసు దుకాణాలపై ఆంక్షలు తప్ప%శొ%పండుగ జరుపుకునే విషయంలో ఎలాంటి కండీషన్స్ లేవు. అయితే దేశవ్యాప్తంగా పలుచోట్ల దీపావళిపై ఆంక్షలున్నాయి. కాలుష్యం విపరీతంగా ఉండే ఢిల్లీ లాంటి ప్రదేశంలో కోర్టు గైడ్లైన్స్ తప్పకుండా పాటించాలన్న నిబంధన ఉంది. ఢిల్లీలో క్రాకర్స్ కాల్చటం టోటల్గా నిషేధం. అక్కడ అమ్మకూడదు..కొనకూడదు. కొన్ని ప్రాంతాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనల ప్రకారం.. 55 డెసిబెల్స్ మించి శబ్దం చేసే క్రాకర్స్ కాల్చకూడదు. అలాగే గ్రీన్ క్రాకర్స్ మాత్రమే కాల్చాలని , అమ్మాలన్న నిబంధన కూడా ఉంది. అయితే శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం లేకుండా గ్రీన్ క్రాకర్స్కు ప్రిఫరెన్స్ ఇస్తే మంచిదని పర్యావరణ వేత్తలు సూచన.

# ఫాంహౌస్ ఘటన వెనుక కుట్ర ఉంది

జన్వాడలోని ఓ విల్లాలో జరిగిన పార్టీ తెలంగాణ రాజకీయాలను హీటెక్కిస్తోంది.. పార్టీలో భారీగా విదేశీ మద్యాన్ని పట్టుబటడం.. డ్రగ్స్ వినియోగించినట్లు ఒకరికి పాజిటివ్ తేలడంతో పోలీసులు విచారణను వేగవంతంచేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ ఘటన వెనుక ప్రభుత్వ కుట్ర ఉందంటూ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన హరీష్ రావు.. దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలి కానీ..పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. తనపై కూడా విచారణ జరుపుతున్నారని.. మూసీ కుట్రలను బయటపెట్టినందుకే కేటీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారంటూ పేర్కొన్నారు. అసలు పార్టీ జరిగింది ఫామ్హౌస్ కాదు.. రాజ్ పాకాల కొత్తగా కట్టిన ఇల్లు అని హరీష్ రావు పేర్కొన్నారు. డ్రగ్స్ పార్టీ, రేవ్ పార్టీ అని మాట్లాడుతున్నారని.. లీకులు ఇస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారంటూ పేర్కొన్నారు. రేవ్ పార్టీలో పిల్లలు, వృద్ధులు ఉంటారా? అని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కొనలేకనే.. కేటీఆర్ పై బురద జల్లుతున్నారని తెలిపారు. ఫాంహౌస్ ఫంక్షన్ లో కేటీఆర్ సతీమణి లేరన్నారు.

కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలు గమనిస్తున్నారన్నారని.. సీఎం రేవంత్ రెడ్డికి విజన్ లేదంటూ హరీష్ రావు పేర్కొన్నారు. రేవంత్ సొంత నియోజకవర్గంలో కూడా ప్రజలు రోడ్డెక్కుతున్నారన్నారు. బండి సంజయ్ తనస్థాయికి తగ్గించుకుని మాట్లాడుతున్నారని



పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలకు %దీ=వా% భయపడదన్నారు. హత్యా రాజకీయాలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీనే రోడ్డు మీదకొచ్చారని, పోలీసుల మీదనే నిర్భందాలు పెట్టిన ఘనత రేవంత్ రెడ్డిది అంటూ హరీష్ రావు పేర్కొన్నారు. పోలీసులే రోడ్డు మీదకు రావటం చరిత్రలో మొదటసారని.. వివరించారు. రుణమాఫీ పై ప్రశ్నించినందుకు రేవంత్ రెడ్డి తనను బాడీ షేమింగ్ చేశారని.. సీఎం వికృతమైన వైఖరిని చూస్తు ప్రజలు విస్తుపోతున్నారన్నారు. ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు కాదు.. 20వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని రాహుల్ గాంధీని తీసుకొని అశోక్ నగర్ కు వచ్చే దమ్ము రేవంత్ కు ఉందా? అంటూ హరీష్ రావు ప్రశ్నించారు. 15వేలు సంగతి అటుంచితే.. ఉన్న పది వేల రైతుబంధు కూడా లేకుండా చేసిన ఘనత రేవంత్ ది అంటూ ఎద్దేవా చేశారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..